



జెండాను ఎగురవేసి గౌరవవందనం చేస్తున్న ఇన్‌ఛార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కలెక్టర్ గౌతమి, డిఐజి అమ్మిరాజు, ఎస్పీ శ్రీనివాసరావు

అనంతను అగ్రగామిగా నిలుపుదాం

◆ జిల్లా సంపూర్ణాభివృద్ధే లక్ష్యం ◆ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డా॥పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి
◆ ఘనంగా 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ◆ ఆకట్టుకున్న శకటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు
◆ ఉత్తమ అధికారులకు అవార్డులు ◆ పాల్గొన్న ఎమ్మెల్యేలు, వివిధ శాఖల అధికారులు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలందరికీ అందించి, అనంతపురం జిల్లాను రాష్ట్రంలో అగ్రభాగంలో నిలిపేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు కృషి చేయాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డా॥పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. అనంతపురం నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం నాడు ఘనంగా నిర్వహించారు. డిఐజి ఆర్ఎస్.అమ్మిరెడ్డి, కలెక్టర్ గౌతమి, ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి మంత్రి జాతీయ పతాకావిష్కరణ చేసి, జాతీయ గీతాలాపన చేశారు. అనంతరం సాయుధ దళాల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో చేపట్టి, అమలు చేస్తున్న అభివద్ధి కార్యక్రమాలపై ప్రజలకు మంత్రి తన సందేశం ద్వారా తెలియజేశారు.

ఎందరో మహనీయుల పోరాట ఫలితంగా దేశానికి స్వాతంత్ర్య సిద్ధించిందని చెప్పారు. స్వాతంత్ర్య పోరాటంలో అనంత జిల్లా నుంచి పప్పూరు రామాచార్యులు, కైపసుబ్రమణ్యం శర్మ, గుత్తి కేశవపిళ్ళై, ఐదుకల్లు సదా శివన్, గుత్తి రామకృష్ణ, పెద్దగొంది



జిల్లా ప్రగతిపై ప్రసంగిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

కొండప్ప శ్రేష్టి, జీవరత్నమ్మ, ఆదిశేషయ్య, హంపన్న వంటి ఎందరో మహనుభావులు పాల్గొన్నారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నేతృతంలో ఆంధ్రప్రదేశ్ చరిత్రలో సరికొత్త అధ్యాయం మొదలైందన్నారు. అవినీతి రహిత సుపరిపాలనే లక్ష్యంగా స్వచ్ఛమైన పాలన సాగుతోందని చెప్పారు. పరిపాలన సౌలభ్యం కోసం ప్రతి పార్లమెంట్ నియోజకవర్గాన్ని ఒక జిల్లాగా ఏర్పాటు చేశామన్నారు. అనంతపురం జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా ఉంచేందుకు అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. నవరత్నాల ద్వారా అర్హులందరికీ సంక్షేమ పథకాల లబ్ధిని అందిస్తున్నట్లు చెప్పారు. మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని ఆవిష్కరించాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ, గ్రామ వార్డు వాలంటీర్ల వ్యవస్థను తీసుకొచ్చారన్నారు. సంక్షేమ ఫలాలు గడపగడపు చేరేందుకు సులభతరంగా ఇంటి మంగిటకే ప్రభుత్వ పరిపాలన తీసుకొచ్చారని తెలిపారు. సమిష్టిగా అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, రాజకీయపక్షాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, బ్యాంకర్లు పనిచేసి జిల్లాను అభివృద్ధి పథకంలో అగ్రగామిగా నిలుపుకుందామని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివద్ధి, సంక్షేమ పథకాల ఫలాలను ప్రజలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, అభివద్ధి పథంలో అనంత జిల్లాను అగ్రస్థానంలో నిలబెట్టడానికి కషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీ తలారి రంగయ్య, ఎపిఐఐసి ఛైర్మన్ మెట్టు గోవిందరెడ్డి, ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరి సాంబశివారెడ్డి, జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, అసిస్టెంట్ కలెక్టర్ కుషాల్ జైన్, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ మంగమ్మ, అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి, రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మన్ నదీం అహ్మద్, రాష్ట్ర రజక కార్పొరేషన్ ఛైర్మన్ మీసాల రంగన్న, నగర మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు కోగటం విజయ భాస్కర్ రెడ్డి, వాసంతి సాహిత్య, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి, ఎడిసిసి బ్యాంక్ ఛైర్మన్ లిఖిత, డిఆర్ఒ గాయత్రి దేవి, సిపిఒ ప్రశాంత్ కుమార్, ఏఎస్పీ హనుమంతు, ఆర్డీవోలు మధుసూధన్, నిశాంత్ రెడ్డి, రవీంద్ర, సిడబ్ల్యూసీ ఛైర్‌పర్సన్ మేడా రామలక్ష్మి, పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న శకటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు

అనంతపురం నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో మంగళవారం నిర్వహించిన 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఏర్పాటు చేసిన శకటాలు, సాంస్కృతి కార్యక్రమాలు, స్టాల్స్ అహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ముందుగా శకటాలకు సంబంధించి దిశ, ఫైర్ శాఖ, గహ నిర్మాణం, వైద్య ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్, వ్యవసాయ శాఖ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, విద్యాశాఖ, తదితర శకటాలు బాగా ముస్తాబు చేసి ప్రదర్శించారు. ఇందులో విద్యా శాఖ శకటం ప్రథమ బహుమతి, వ్యవసాయ శాఖ శకటం రెండవ బహుమతి, ఐసిడిఎస్ శకటం మూడవ బహుమతిని గెల్చుకున్నాయి. తదనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు దేశభక్తిని చాటాయి. అందులో అనంతపురం రక్షక ప్రీ ప్రైమరీ స్కూల్ విద్యార్థులు వందేమాతరం అంటూ మూడు నిమిషాల పాటు చేసిన నత్యం అలరించింది. అనంతపురం పేస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌కు చెందిన 200 మంది విద్యార్థులు జయహో అంటూ 6 నిమిషాల పాటు చేసిన నత్యం ఆకట్టుకుంది. అనంతపురం కెఎస్ఆర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన 80 మంది విద్యార్థులు 'మా తెలుగు నేల మహా తెలుగు నేల' అంటూ ఐదు నిమిషాల పాటు చేసిన నత్యం అలరించింది. అనంతరం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, కలెక్టర్, ఎస్పీ తదితరులు ఆయా శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాళ్లను పరిశీలించారు. పోలీస్, అగ్రికల్చర్, హార్టికల్చర్, ఏపీఎంఐపీ, మత్స్య, చేనేత జౌళి శాఖ, డీఆర్డీఏ, మెప్మా, ఐసిడిఎస్, బీసీ, ఎస్సీ, ఎస్టీ, తదితర సంక్షేమ శాఖలు, వైద్య ఆరోగ్యశాఖ, ఎండోమెంట్, పశుసంవర్ధక శాఖల ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాల వివరాలను, అభివద్ధి కార్యక్రమాలను తెలుపుతూ ఏర్పాటుచేసిన స్టాల్స్ ఆకట్టుకున్నాయి.



విద్యాశాఖ మనబడి నాడు-నేడు శకటం



గౌరవవందనం స్వీకరిస్తున్న ఇన్‌ఛార్జి మంత్రి పెద్దిరెడ్డి



వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు



సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విద్యార్థులు

స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తిని కాపాడుకుందాం

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్

ప్రజాశక్తి అనంతపురం కలెక్టరేట్

అనేకమంది త్యాగ ఫలితమే భారత స్వాతంత్ర్యం సిద్ధించిందని.. పోరాట స్ఫూర్తిని కాపాడుకోవడం కోసం అందరూ కృషి చేద్దామని సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ పిలుపునిచ్చారు. మంగళవారం సిపిఎం నగర 1వ కమిటి ఆధ్వర్యంలో పాతూరు గాంధీ విగ్రహం వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్, మానవ హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు చంద్రశేఖర్ మాట్లాడుతూ బ్రిటీష్ వారిని దేశం నుంచి పారదోలడంలో ఏ పాత్రలేని పార్టీ నేడు దేశాన్ని పరిపాలిస్తోందన్నారు. వారు స్వాతంత్ర్య స్ఫూర్తికి విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. అందరికీ విద్య, ఉద్యోగం, ఇల్లు, బట్ట, తిండి గ్యారెంటీగా ఉండాలంటే అందుకు స్వాతంత్రమే పరిష్కారమని నాటి జాతీయోద్యమం భావించిందన్నారు. అందుకనే కుల మతాలకు అతీతంగా దేశ ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించారని తెలిపారు. నేడు దేశాన్ని పాలిస్తున్న బిజెపి మాతృసంస్థ ఆర్ఎస్ఎస్‌కు ఈ ఉద్యమంలో విద్రోహ పాత్ర మాత్రమే ఉందన్నారు. ఆర్ఎస్ఎస్ నాయకుడు బ్రిటీష్ పాలకులకు లొంగిపోయి లిఖితపూర్వకంగా క్షమాపణలు కోరుకున్నాడని గుర్తు చేశారు. మణిపూర్, హర్యానా రాష్ట్రాల్లో జరుగుతున్న మారణహోమం దేశ ప్రతిష్టను మంట కలిపిందన్నారు. ఇలాంటి స్థితిలో మరోసారి స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో లౌకిక రాజ్యాంగ పరిరక్షణ కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర 1వ కమిటీ కార్యదర్శి వి.రామిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు వెంకటనారాయణ, సిఐటియు నగర అధ్యక్షులు బాబు, హమాలీ యూనియన్ నాయకులు సుబ్రమణ్యం, హమాలీ యూనియన్ నాయకులు ప్రసాద్, మున్సిపల్ యూనియన్ నాయకులు ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.



జెండా వందనం చేసి మాట్లాడుతున్న మానవ హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు చంద్రశేఖర్, పక్కన సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్

◆ ప్రాజెక్టు పనుల్లో ప్రీక్లోజరే అధికం
◆ హెచ్ఎల్ఎంసి పనుల రద్దుతో దినదిన గండం
◆ ఆగిన ఎంపి దక్షిణ కాలువ, గుంతకల్లు కాలువ పనులు

రద్దైనవే ఎక్కువ..?!



ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

వైసిపి నాలుగేళ్ల పాలనలో సాగునీటి ప్రాజెక్టు పనులు చేసిందాని కంటే రద్దయినవే ఎక్కువ. అతి ముఖ్యమైన పనులు కూడా రద్దవడంతో సాగునీరు ముందుకు సాగడం గగనంగా మారుతోంది. జిల్లాకు అత్యంత ప్రధానమైన తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ మొదలుకుని అనేక పనులు ఎక్కడివక్కడ ఆగిపోయాయి. దీంతో నీటి నిర్వహణ ఇబ్బందికరంగా మారింది. తుంగభద్ర కాలువకు ఎప్పుడు ఎక్కడ గండ్లు పడుతాయోనని భయంభయంగానే అధికారులు పనులు కానిస్తున్నారు.

తుంగభద్ర ప్రధాన కాలువ ఆధునీకరణ రద్దు...

తుంగభద్ర డ్యామ్ నుంచి అనంతపురం జిల్లాకు సాగు, తాగునీటిని అందించే ప్రధాన కాలువ తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ 105 కిలోమీటర్లు కర్నాటకలో పూర్తి చేసుకుని బొమ్మనహల్ మండలంలో జిల్లాకు ప్రవేశిస్తుంది. అక్కడి నుంచి 84.54 కిలోమీటర్లు జిల్లాలో ఉంటుంది. ఈ కాలువ ప్రస్తుతం 2600 క్యూసెక్కులు ప్రవాహ సామర్థ్యముంది. దీన్ని 4200 క్యూసెక్కులకు పెంచాలని నిర్ణయించడంతోపాటు కాలువను ఆధునీకరించాలని నిర్ణయించి 2007వ సంవత్సరంలో రూ.458.42 కోట్లతో పనులు చేపట్టారు. క్రాప్ హాలిడే ఏదీ లేకుండా సీజన్ లేని సమయాల్లో అంటే కాలువలో నీరు ప్రవహించినప్పుడు పనులు చేపట్టాలని నిర్ణయించారు. నాలుగు సంవత్సరాల్లో ఈపనులు పూర్తి చేయాలన్నది లక్ష్యం. కాని సకాలంలో పూర్తి కాకుండా ఏటా లక్ష్యాన్ని పెంచుకుంటూపోయారు. 2019 వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దీన్ని పూర్తిగా రద్దు చేసింది. అప్పటి వరకు 309.78 కోట్లు ఖర్చు చేసింది. తక్కిన పనులన్నింటినీ రద్దు చేయడమే కాకుండా తిరిగి ఐదు సంవత్సరాలు పని చేయడానికి వీల్లేదన్న నిబంధన కూడా అందులో పెట్టింది. దీంతో తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ పనులు ఎక్కడివక్కడే ఆగిపోయాయి. గట్లు బలహీనపడి ఉండటంతో ఎప్పుడు ఎక్కడ గండిపడుతుందో తెలియని పరిస్థితి నెలకొంది.

హంద్రీనీవాలో తొమ్మిది పనులు

ఇదే తరహాలో హంద్రీనీవా పనుల్లోనూ ప్రభుత్వం తొమ్మిది పనులను రద్దు చేసింది. మొదటి విడతలో తొమ్మిది పనులు, రెండో విడతలో 19 పనులు కలిపి మొత్తం 28 పనులు నడుస్తున్నాయి. వీటి విలువ రూ.3374 కోట్లు. అయితే ఇందులో రూ.1231 కోట్ల పనులు జరిగాయి. తక్కిన 2154 కోట్ల పనులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ పనుల్లో తొమ్మిది పనులను ప్రభుత్వం ప్రీక్లోజర్ చేసింది. మొదటి విడతలో ఆరు, రెండో విడతలో తొమ్మిది పనులు ప్రీ క్లోజ్ చేసింది.

మిడ్‌పెన్నార్ దక్షిణ, గుంతకల్లు బ్రాంచ్ కెనాల్ పనులు అమోయమయంలోనే.?

ఇక మిడ్‌పెన్నార్ దక్షిణ కాలువ పనుల పరిస్థితి అదే తీరున ఉంది. మిడ్‌పెన్నార్ డ్యామ నుంచి ఈ కాలువ పొడవు కూడా 84 కిలోమీటర్లు ఉంది. ఈ కాలువ ఆధునీకరణ కూడా రూ.509.158 కోట్లతో చేపట్టారు. ఇందులో రూ.158.13 కోట్ల పని జరిగింది. తక్కన పని జరగలేదు. ఇక ఈ పనులు చేయలేమంటూ కాంట్రాక్టర్లు చేతులెత్తేశారు. ఇక గుంతకల్లు బ్రాంచ్ కెనాల్ పనులు రూ.234.67 కోట్లతో చేపట్టారు. ఇప్పటి వరకు రూ.176 కోట్ల పనులు చేశారు. ఇక వీరు చేయలేమని చెప్పడంతో పనులు ఆగిపోయాయి. ఇక జిల్లాకు ప్రధానమైన సాగునీటి ప్రాజెక్టు పనులన్నీ ఎక్కడివక్కడ ఆగిపోయాయి.

గిట్టుబాటు ధర లేక చీనీ రైతు డీలా

సూట్ పేరుతో మోసం.. ఆందోళనలో అన్నదాతలు



చీనీతోట

ప్రజాశక్తి-ఆత్మకూరు

చీనీకాయల ధరలు అమాంతంగా తగ్గిపోవడంతో అన్నదాతలు తీవ్ర ఆందోళనకు గురువుతున్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంతో నష్టాలు చవి చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందనిరైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చీనీ తోటల పెంపకానికి ఆత్మకూరు మండలం ప్రసిద్ధి. మండలంలో దాదాపు 8 వేల హెక్టార్లలో పంట సాగులో ఉంది. ప్రతి ఏడాది ఈ సీజన్‌లో దాదాపు 80 వేల టన్నుల దిగుబడి వచ్చేది. ప్రస్తుతం అనంతపురం, బెంగళూరు మార్కెట్లలో టన్ను కేవలం రూ.10 వేల నుంచి రూ.16వేలలోపే ధర పలుకుతోందని రైతులు చెబుతున్నారు. ఈ ధరకు చీనీకాయలు విక్రయిస్తే పెట్టిన పెట్టుబడులు కూడా రావని ఆవేదన చెందుతున్నారు. అనతికాలంలోనే రైతులకు సరైన ధరలు లభించకపోవడంతో తమ ఉత్పత్తులను తీసుకెళ్లకపోవడంతో మార్కెట్‌లో వ్యాపారాలు నిలిచిపోయాయి. కనీసం ప్రభుత్వం అయినా స్పందించి లోకల్ వ్యాపారులను కాకుండా ప్రముఖ కంపెనీలను ఆహ్వానించి వారిచేత చీనీకాయలు కొనుగోలు చేసేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

సూట్ పేరుతో మోసం

రైతులు తమ తోటల వద్ద చీనీకాయలు విక్రయించాలంటే ప్రతి పది టన్నులకు 2.5 టన్నులు సూటు పేరుతో ఉచితంగా వ్యాపారులకు ఇవ్వాల్సి వస్తుంది. ఈ సూట్‌ను నియంత్రించడానికి పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా ఏ మాత్రం ప్రయోజనం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు స్పందించి సూటు నియంత్రించడానికి చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

సూట్ నియంత్రించేలా చర్యలు చేపట్టాలి

అధికారులు, రాజకీయ నాయకులు చీనీ కాయల కొనుగోలులో సూట్ నియంత్రించేలా చర్యలు తీసుకోవాలి. సూటు పేరుతో వ్యాపారులు మోసం చేస్తున్నారు. అధికారులు చర్యలు తీసుకుని న్యాయం చేయాలి.

గొల్ల శివానంద్, చీనీ రైతు, తలుపూరు

కనీస మద్దతు ధర ప్రకటించాలి

టన్ను చీనీ కాయలు కనీసం మద్దతు ధర రూ.50 వేలు ప్రకటించాలి. దీంతో పెట్టుబడులు పోనూ కొంతమేర ఆదాయం వచ్చే అవకాశం ఉంటుంది. కావున ప్రభుత్వం ఈ దిశగా చర్యలు తీసుకోవాలి.

ఆవుల లోకనాథ్‌రెడ్డి, చీనీ రైతు, ఆత్మకూరు

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా...

ప్రస్తుతం మార్కెట్లో చీనీ కాయలు ధరలు తక్కువగా ఉన్నాయి. అదేవిధంగా కొనుగోలులో సూట్‌ను నియంత్రించేలా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం జరిగేలాగా చూస్తా..

ధనంజయ్, ఉద్యానవన శాఖ అధికారి, ఆత్మకూరు

మహిళ అత్యాచార ఘటనపై దర్యాప్తు చేస్తాం

ఎస్పీ శ్రీనివాసరావు

ప్రజాశక్తి-అనంతపురం

'కళ్యాణదుర్గం మండలం ఈస్టుకోడిపల్లి గ్రామంలో మహిళపై సామూహిక అత్యాచారం జరిగిందన్న ఆరోపణలపై దర్యాప్తు చేపడుతాం... ఇందులో సిబ్బంది తప్పున్నట్టు తెలిసినా చర్యలు తీసుకుంటాం' అని ఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం సాయంత్రం స్థానిక పోలీసు కాన్ఫరెన్సు హాలులో మీడియాతో మాట్లాడుతూ కళ్యాణదుర్గంలో ఈస్టు కోడిపల్లి గ్రామంలో మహిళపై సామూహిక అత్యాచారం జరిగిందన్న ప్రచారంపై విచారిస్తున్నట్లు తెలిపారు. ఆగస్టు 10న బాధిత మహిళ మరో వ్యక్తితో ఇంట్లో ఉండగా కొంతమంది గమనించి బయట నుంచి ఇంటికి గడె వేసి పోలీసులకు సమాచారం అందించారన్నారు. వెంటనే పోలీసులు వెళ్లి విచారించి ఉదయం సదరు మహిళను స్టేషన్‌కు రావాల్సిందిగా సూచించారని తెలిపారు. ఇందులో భాగంగానే ఉదయం స్టేషన్‌కు వచ్చిన ఆమె తనపై అత్యాచారయత్నం జరిగినట్టు ఫిర్యాదు చేసిందన్నారు. హరి అనే వ్యక్తి మూడు నెలలుగా ఈ రకంగా వేధిస్తున్నాడని ఫిర్యాదులో వివరించారు. తర్వాత సోమవారం నిర్వహించిన స్పందనలో కూడా పోలీసులు పట్టించుకోవడం లేదని ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. ముందు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. ఇంకా ఏమైనా ఇబ్బందులున్నా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మొత్తం ఘటనపై డీఎస్పీ చేత విచారణ చేపట్టి అందులో పోలీసు నిర్లక్ష్యమున్నా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మురిసిన త్రివర్ణపతాకం

జిల్లావ్యాప్తంగా ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, వైసిపి నాయకులు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కలెక్టర్ కార్యాలయంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆవరణలో ఏర్పాటు చేసిన జెండాను కలెక్టర్ ఎమ్.గౌతమి ఎగురవేసి గౌరవవందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, డిఆర్‌ఓ గాయత్రిదేవి తదితరులు పాల్గొన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ పెన్సనర్స్ సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యాలయ ఆవరణలో ఏర్పాటు ఏసిన జాతీయ జెండాను పెన్షనర్స్ సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దన్న గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా 85 నిండిన సీనియర్ విశ్రాంత ఉద్యోగులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శీలా జయరామప్ప, కార్యనిర్వాహక కార్యదర్శి ప్రభాకర్, సహాధ్యక్షులు కలందర్, కోశాధికారి రామకృష్ణ, ఉపాధ్యక్షులు డేనియల్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో

సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం అర్ధరాత్రి అంబేద్కర్ నగర్‌లో నిర్వహించిన వేడుకల్లో జాతీయ జెండాను ఎగురవేసి గౌరవవందనం సమర్పించారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్, ఏపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం.బాలరంగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.క్రిష్ణమూర్తి, సిఐటియు జిల్లా కోశాధికారి గోపాల్, మున్సిపల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నాగభూషణ, నాయకులు ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.
అలాగే తోపుడబండ్ల వ్యాపారులు (సిఐటియు అనుబంధం) ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సర్వజనాసుపత్రి వద్ద ఏర్పాటు చేసిన జాతయ జెండాను సిపిఎం నగర 1వ కమిటి కార్యదర్శి రామిరెడ్డి హాజరై ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కార్యదర్శి వెంకటనారాయణ, నగర ఉపాధ్యక్షులు ప్రకాష్‌రెడ్డి, శివారెడ్డి, రవిరమణ, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు. అలాగే రాజీవ్ కాలనీలో సిపిఎం నగర 1వ కమిటీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బాబు తదితరులు పాల్గొన్నారు.

అలాగే జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను జిల్లా గ్రంథాలయ సంస్థ ;ఛౌర్‌పర్సన్ ఎల్ఎం.ఉమామోహన్‌రెడ్డి ఎగురవేసి గౌరవవందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.రమా, మాజీ ఛైర్మన్ ఎల్ఎం.మోహన్‌రెడ్డి, డిప్యూటీ లైబ్రేరియన్ సుబ్బరత్నమ్మ, సిబ్బంది శివ శంకర్‌ప్రసాద్, ఇంతియాజ్ అహమ్మద్, రామాంజినమ్మ, కావేరి, మల్లికార్జున, శ్రీవిజయ, సరస్వతమ్మ, నాగమణి, ఉజ్జినేశ్వరి, ఇందిరమ్మ, గంగాధర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఇకపోతే టిడిపి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం టిడిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి ముఖ్య అతిథిగా హాజరై జెండాను ఎగురవేసి గౌరవవందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం : గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్యాన్ని సిఎం జగన్ తీసుకొచ్చారని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం అనంతపురం నగర పాలక సంస్థలో జాతీయ పతాకాన్ని మేయర్ వసీం, కమిషనర్ భాగ్యలక్ష్మితో కలిసి ఎగురవేశారు. అనంతరం వైసిపి కార్యాలయం, కోర్టు రోడ్డు వద్ద ఉన్న పరేడ్ మైదానంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ బ్రిటీష్ పాలన నుంచి దేశాన్ని విముక్తి చేయడం కోసం గాంధీజీ నాయకత్వంలో ఎన్నో పోరాటాలు సాగాయన్నారు. ఈ క్రమంలో ఎంతోమంది ప్రాణత్యాగాలు చేశారన్నారు. అదే విధంగా పేద, ధనిక అన్న తారతమ్యం లేకుండా సీఎం జగన్ నాయకత్వంలో రాజకీయ, సామాజిక, ఆర్థిక న్యాయం అందరికీ సమానంగా అందుతోందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి విప్లవాత్మక మార్పును తీసుకొచ్చారు.

నగర సమీపంలోని ఇటుకలపల్లి వద్ద ఉన్న అనంత లక్ష్మి ఇంటర్నేషనల్ పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పాఠశాల వ్యవస్థాపకులు అనంత రాముడు జాతీయ పతాకావిష్కరణ గావించారు. ఈ కార్యక్రమంలో సీఏఓ నరసింహారావు, ప్రిన్సిపల్ నలిన, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కూడేరు మండలం గుటుకూరు గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న సైనికపురంలో కెప్టెన్ షేకన్న ఆధ్వర్యంలో మొదటిసారి మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఇందులో భాగంగా దేశం కోసం ప్రాణాలర్పించిన వారిని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కెప్టెన్ ఉమామహేశ్వరరావు, తిమ్మారెడ్డి, రామస్వామి, ఉప్పర నారాయణస్వామి, రామచంద్రుడు, గొల్ల రామన్న, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీచైతన్య బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఎజిఎం సుబ్బారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సమీనఖాన్, వైస్ ప్రిన్సిపాల్ షమీనా, డీన్ సత్యనారాయణ, సీ బ్యాచ్ ఇన్‌ఛార్జి చంద్రమోహన్, అకడమిక్ ఇన్‌ఛార్జి నాగభూషణం, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.స్థానిక రుద్రంపేట బైపాస్‌లోని శ్రీచైతన్య పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జెండాను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఎజిఎంతోపాటు ప్రిన్సిపాల్ శ్రీదేవి, ఎఓ విజయకృష్ణన్, ప్రైమరీ ఇన్‌ఛార్జి సరిత, ప్రీ ప్రైమరీ ఇన్‌ఛార్జి అమరావతి, పిఇటి శివప్రసాద్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ మధుకర్, డాన్స్ మాస్టర్ విష్ణు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. అలాగే ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న ఎటిపి-7 బ్రాంచిలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పర్వీన్, ఎజిఎం సుబ్బారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అలాగే పాముదాయి బ్రాంచిలో జెండాను ఎగురవేశారు. ఈ వేడుకల్లో ప్రిన్సిపల్ స్వరూప, వైస్ ప్రిన్సిపల్ రాయుడు, కరీముల్లా, డీన్ ధరియావళి, గంగాధర్ ప్రైమరీ ఇన్‌ఛార్జి వంశీప్రియ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



అనంతలక్ష్మిలో జెండా ఎగురవేసి మాట్లాడుతున్న ఛైర్మన్ అనంతరాముడు

అలాగే నగరంలోని గఫూర్ కాలనీలో డాక్టర్ కెఎస్ఎ ఆర్.గఫూర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ సెంటర్‌లో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గఫూర్, తదితరులు పాల్గొన్నారు. ఇకపోతే నగరంలోని అర్బన్ బ్యాంకులో ఛైర్మన్ జెఎల్.మురళి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు వైస్ ఛైర్మన్ బావిగడ్డ రమణయ్య, డైరెక్టర్లు రామాంజినేయులు, సుబ్రమణ్యం, సుంకర రమేష్, చంద్రశేఖర్, వెంకటాద్రి, రోళ్ల భాస్కర్, చింతా భాస్కర్, బ్యాంకు సిఇఒ విజయభాస్కర్, బ్యాంకు ఉద్యోగులు పాల్గొన్నారు.
అలాగే డాక్టర్ అక్బర్ ఐ హాస్పిటల్‌లో డాక్టర్ అక్బర్‌సాహెబ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు మిథునారెడ్డి, డాక్టర్ షాజియా, రాణి ఐశ్వర్య, సీఈవో డాక్టర్ నూర్, మేనేజర్ ఆరీఫ్, సిబ్బంది నిజాముద్దీన్, జాన్, నిజాముద్దీన్, లక్ష్మి, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.
అలాగే జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో డిఎంఅండ్‌హెచ్ఓ యుగంధర్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సుజాత, డా.చెన్నకేశవులు, డా.అనుపమ, డా.నారాయణస్వామి, డా.మహేంద్రనాథ్, ఇన్‌ఛార్జి ఎఓ తారామోహన్, మలేరియా అధికారి ఓబులు, మాస్ మీడియా అధికారి ఉమాపతి, త్యాగరాజు, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

ఇకపోతే నగరంలోని సప్తగిరి సర్కిల్‌లో ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు టిసి.వరుణ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా లీగల్ సేల్ అధ్యక్షులు మురళి, జిల్లా ఉపాధ్యక్షులు జయరామ్‌రెడ్డి, అంకే ఈశ్వరయ్య, ప్రధాన కార్యదర్శులు పత్తి చంద్రశేఖర్, కుమ్మర నాగేంద్ర, జిల్లా కార్యదర్శులు రాపా ధనుంజయ్, చొప్ప చంద్ర, కిరణ్‌కుమార్, జయమ్మ, ఆవుకు విజయకుమార్, నగర ఉపాధ్యక్షులు సదానందం, నగర ప్రధాన కార్యదర్శులు మేదర వెంకటేష్, హుస్సేన్, కార్యదర్శులు కుమ్మర మురళీకృష్ణ, విశ్వనాథ్, అంజి, లాల్‌స్వామి, సంపత్, వెంకటరమణ, ఆకుల అశోక్, నాయకులు చిరు, రహీం బాషా, కాకర్ల శీన, హిద్దు, నజీమ్, నౌషాద్, విజయ్ దేవరయల్, వీరమహిళలు అనసూయ, దాసరి సరిత, తదితరులు పాల్గొన్నారు.

అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 4వ తరగతి ఉద్యోగుల జిల్లా సంఘం భవనం ఆవరణలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట చెన్నప్ప ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎస్.వెంకటరమణ, జిల్లా సహా అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి, ఉపాధ్యక్షులు కె.శ్రీహరి, జి.వెంకటరమణ, జిల్లా సంయుక్త కార్యదర్శి వి.ఎం.క్రిష్ణమూర్తి, సంయుక్త కార్యదర్శి నాగరాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శి కె.సుధాకర్, నగర శాఖ అధ్యక్షులు రత్నాకరరాజు, కార్యదర్శి జాఫర్‌వలి, ఉపాధ్యక్షులు ఎస్.ఫకృల్లాఖాన్, ఉపాధ్యక్షులు టి.ధనుజయ, కోశాధికారి సి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నగరంలోని ఆదిమూర్తి నగర్‌లో ఉన్న శ్రీచైతన్య పాఠశాల 9వ బ్రాంచిలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో ఎజిఎం సుబ్బారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శాంత, జిల్లా కోఆర్డినేటర్ తిరుమలేష్, అకడమిక్ డిన్ గంగాధర్, ప్రైమరీ ఇన్‌ఛార్జి చంద్రకళ, ఫ్రీ ప్రైమరీ ఇన్‌ఛార్జి బత్తుల, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే ఎడిసిసిబి ప్రధాన కార్యాలయంలో ఛైర్‌పర్సన్ లిఖిత జాతీయ పథకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మంగమ్మ, మాజీ ఛైర్మన్ వీరాంజనేయులు, బ్యాంకు సీఈఓ రాంప్రసాద్, జనరల్ మేనేజర్ సురేఖరాణి, డిడిఎం నాబార్డ్ అనురాధ, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే స్థానిక మూడవ రోడ్డులోని సాయి విజ్ఞాన్ పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ఎంపీ శ్రీనివాసులు కరుణాకర్ బాబు ప్రిన్సిపల్ లావణ్య రామ్ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఇకపోతే పీవీకేకే ఇంజినీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ బండి రమేష్‌బాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రాఘవేంద్రప్రసాద్, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ వైభవ్, ఫార్మసీ ప్రిన్సిపాల్ శ్రీధర్, ఎఓ మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆజాద్‌నగర్‌లోని నవభారత్ పాఠశాలలో కరస్పాండెంట్ నిట్టూరు శసిభూషణ్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. రాజీవ్‌కాలనీలోని శ్రీసాయి విద్యామందిర్ పాఠశాలలో కరస్పాండెంట్ జానకిరాములు జెండా ఎగురవేశారు. లోటస్ కిడ్స్ అమెరికన్ ఇంటర్నేషనల్ పాఠశాలలో ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ వసుంధరాదేవి జెండా వందనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ నిర్మల్ ఆనంద్, ఉపాధ్యాయులు లావణ్య, జబీనా, సుమ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. స్థానిక విన్సెంట్ ఫెర్రర్‌నగర్‌లోనిషిరిడి సాయి మోక్షిత్ పాఠశాలలో కరస్పాండెంట్ కె.సుబ్బారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వై.లక్ష్మీసుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు. స్థానిక గుత్తి రోడ్డులోని విజ్ఞాన్ కళాశాలలో కళాశాల కరస్పాండెంట్ శివశంకర్ డైరెక్టర్ రమాదేవి, ప్రిన్సిపల్ తులసీదాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అలాగే సంసిద్ సెయింట్ జోసెఫ్ పాఠశాలలో ప్రిన్సిపల్ శ్రీవాణి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెయింట్ జోసెఫ్ సంస్థ ప్రతినిధులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

పెద్దపప్పూరు : మండల పరిధిలోని చిన్నపప్పూరు సమీపంలో ఉన్న మౌర్య పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఆంజనేయులు మాట్లాడుతూ ఎందరో త్యాగాల ఫలమేనని మన స్వాతంత్ర్యం అన్నారు. అలాంటి వారిని స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శివ, శ్రీనివాస్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో మండల అధ్యక్షుడు రామిరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అలాగే ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో అధికారులు జెండాలను ఎగురవేశారు.

పుట్లూరు : మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాలను ఎగురవేశారు. పోలీస్‌స్టేషన్‌లో సిఐ వేణుగోపాల్, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి రాఘవరెడ్డి, తహశీల్దార్ కార్యాలయంలో ఎంఇఓ శ్రీదేవి, గ్రంథాలయంలో అధికారి జయరాముడు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ శ్రీవాణి తదితరులు త్రివర్ణ పథకాన్ని ఎగరవేశారు.

నార్పల : మండల పరిధిలోని పలు కార్యాలయాలు, పాఠశాలల్లో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా స్థానిక గాంధీ సర్కిల్‌లోని గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు నార్పల సత్యనారాయణరెడ్డి, ఎంఇఎంఎస్ రాష్ట్ర డైరెక్టర్ నిట్టూరు రఘునాథరెడ్డి, జడ్పీ వైస్ ఛైర్‌పర్సన్ నాగరత్నమ్మ, ఎంపిపి నాగేశ్వరరావు, పలువురు వైసిపి నాయకులు, అధికారులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి నాగేశ్వరరావు, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సురేష్‌బాబు, ఎంఇఓ కార్యాలయంలో ఎంఇఓ కృష్ణయ్య, వ్యవసాయ అధికారి కార్యాలయంలో వ్యవసాయ అధికారి చిన్న వీరాస్వామి, పంచాయతీ కార్యాలయంలో సర్పంచి సుప్రియ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గూగూడు ఎంపిటిసి రాజారెడ్డి, బండ్లపల్లి ఎంపిటిసి శంకర్‌యాదవ్, బాలనాగి, శ్రీనివాసులు, చికెన్ గోపాల్, ఎంపిడిఓ దివాకర్, ఇఓఆర్‌డి లక్ష్మీనరసింహా, తదితరులు పాల్గొన్నారు. అలాగే జనసేన పార్టీ మహిళా కార్యాలయంలో మహిళా విభాగం రాయలసీమ ప్రాంతీయ కమిటీ సభ్యురాలు పెండ్యాల శ్రీలత ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం నగర ప్రధాన కార్యదర్శి పెండ్యాల చక్రపాణి, వీర మహిళలు శైలజ, లక్ష్మి, శ్రీదేవి, ధార్బి, జయంతి, నాయకులు సాదినేని కార్తిక్, ప్రసాద్, మహిళలు, పాల్గొన్నారు.

ఆత్మకూరు : మండల వ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

శింగనమల : మండల వ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని సహకార సొసైటీ కార్యాలయంలో ఛైర్మన్, డిసిఎంఎస్ డైరెక్టర్ బొమ్మన శ్రీరామిరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యాలయ సిబ్బంది రామాంజనేయులు, సూరి, నారాయణస్వామి, రసూల్, కుళ్లాయిస్వామి, వైసిపి నాయకులు పత్తి లక్ష్మీనారాయణరెడ్డి, దుద్దేకుంట భాస్కర్‌రెడ్డి, మర్తాడు ఆలీబాషా, భాస్కర్‌యాదవ్, అనిల్‌కుమార్‌యాదవ్, మత్స్యకార సంఘం నాయకులు వెంకటనారాయణ, చిరంజీవి, నవీన్, చిట్టి బాషా, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని గుమ్మేపల్లిలో సర్పంచి డేగల లలితమ్మ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి, సచివాలయ సిబ్బంది మహమ్మద్‌రఫీ, నాగరాజు, పవన్‌కుమార్‌రెడ్డి, ఉపాధ్యాయులు ప్రభాకర్‌రెడ్డి, రవి, నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

బెలుగుప్ప : మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఓబులేసు, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి పెద్దన్న, ఎంపిడిఓ రామచంద్ర, ఎంఇఓ మల్లారెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ రామకృష్ణయ్య, సింగిల్‌విండో అధ్యక్షుడు శివలింగప్ప, సొసైటీ కార్యాలయంలో ఎఓ పృథ్వీసాగర్, తదితరులు జెండాలను ఎగురవేశారు. ఇకపోతే జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత విశ్రాంతి ఉపాధ్యాయులు సిరిపురం నాగరాజు, పాఠశాల కరస్పాండెంట్ మారెన్న, పాఠశాల డైరెక్టర్లు నాగభూషణ, తిప్పేస్వామి, ఉపాధ్యాయ బృందం ఆటలపోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు.

బొమ్మనహాల్ : మండలంలోని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల వద్ద మువ్వెనల జెండాను ఎగరవేశారు. ఇందులో భాగంగా ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

రాయదుర్గం : పట్టణంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా విప్ కాపు రామచంద్రారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం, ఎంపిడిఓ కార్యాలయాల్లో గౌరవ వందనం స్వీకరించారు. మున్సిపల్ కార్యాలయంలో పురపాలక సంఘ అధ్యక్షులు పొలాల శిల్ప జాతీయ జెండాను ఎగరవేశారు. తర్వాత పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నుంచి లక్ష్మీబజార్ మీదుగా వినాయక కూడలి వరకూ ర్యాలీ నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ మారుతి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ.లక్ష్మన్న, సెయింట్ థామస్ పాఠశాలలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఛైర్‌పర్సన్ కాపు భారతి త్రివర్ణ పతాకం ఎగరవేశారు. అన్వర్ ఉలూమ్ మదర్సాలో పాఠశాల ఉపాధ్యక్షులు జిలాన్, టిడిపి కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు నాగరాజు జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమాల్లో పురపాలక సంఘం ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌యాదవ్, వలిబాషా, రాయదుర్గం మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి, వైసిపి రాష్ట్ర రైతు విభాగం ప్రధాన కార్యదర్శి ఉపేంద్రరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, మున్సిపల్ వార్డు సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

యాడికి : లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రాయలచెరువు హైస్కూల్ విద్యార్థులు 100 మీటర్ల త్రివర్ణ పతాకంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ ర్యాలీలో ఇన్‌ఛార్జి హెడ్‌మాస్టర్ సూర్యనారాయణరెడ్డి, బాబు, లయన్స్ క్లబ్ సభ్యులు రవిప్రసాద్, సత్యనారాయణ, జయరామిరెడ్డి, బాబా ఫకృద్దీన్, సూర్యనారాయణ, ప్రసాద్, కులశేఖర్, ఇస్మాయిల్, శ్రీధర్, మురళి, సూరి, రామక్రిష్ణ, ప్రవీణ్, దివాకర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అనంతపురంసిటీ : అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామ సచివాలయం, ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సర్పంచి సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నరసింహారెడ్డి, వైసీపీ నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ : ఉరవకొండ, విడపనకల్ మండల కేంద్రాలతో పాటు ఆయా గ్రామాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా ఉరవకొండ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్వాతంత్రోద్యమంలో పాల్గొన్న కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. అలాగే వైసిపి కార్యాలయంలో యువజన విభాగం జోనల్ ఛైర్మన్ వై.ప్రణయ్‌రెడ్డి పతాకావిష్కరణ చేశారు.

బుక్కరాయసముద్రం : మండలంలోని వాడవాడలో జాతీయ పతాకం రెపరెపలాడింది. ఇందులో భాగంగా ఎంపిడిఓ, తహశీల్దార్, డిఆర్‌డిఎ, ఐకెపి ఆర్డీటీ కార్యాలయాలు, పోలీస్‌స్టేషన్, ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, సెంట్రల్ యూనివర్శిటీ, సెంట్రల్ జైలు తదితర చోట్ల జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో తహశీల్దార్ రమాదేవి, ఎంపిపి దాసరి సునీత, జడ్పిటిసి భాస్కర్, ఇఓఆర్‌డి దామోదరమ్మ, ఎపిఎం మద్దిలేటి, ఎపిఓ పోలేరయ్య, బుక్కరాయసముద్రం సర్పంచి పార్వతి, ఎంపిటిసి వెంకట శివారెడ్డి, పసలూరు సర్పంచి కల్పన, తదితరులు పాల్గొన్నారు.



పెద్దపప్పూరులో జెండా వందనం చేస్తున్న మండలాధ్యక్షులు రామిరెడ్డి, విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న మౌర్య పాఠశాల కరస్పాండెంట్ ఆంజనేయులు

తాడిపత్రి రూరల్ : మండలంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పాఠశాలలు, సచివాలయాలు, గ్రామ పంచాయతీల పరిధిలో, రూరల్ పోలీస్‌స్టేషన్, తహశీల్దార్, ఎంపిడిఓ కార్యాలయాలు, వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పోలీసులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

గార్లదిన్నె : మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు సుంకన్న, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపీపీ వెంకట్‌నారాయణ, ఎంపిడిఓ తేజోష్ణ, తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ మల్లికార్జున, పోలీస్‌స్టేషన్‌లో సిఐ అస్రార్‌బాషా, ఎస్ఐ సాగర్ జాతీయ జెండాలను ఎగురవేశారు.

గుత్తి : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గుత్తిలో మంగళవారం ఘనంగా జరిగాయి. న్యాయస్థానాల ప్రాంగణంలో సీనియర్ సివిల్ జడ్జి హరిత, జూనియర్ సివిల్ జడ్జి దీప్తి, మున్సిపాలిటీ కార్యాలయంలో ఛైర్‌పర్సన్ డి.వన్నూరుబీ, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ జి.విశాలాక్షి, తహశీల్దార్ కార్యాలయంలో ఉప తహశీల్దార్ లలిత, పోలీస్ స్టేషన్లో సీఐ ఎం. వెంకటరామిరెడ్డి, సెబ్ కార్యాలయంలో సెబ్ బి.వరలక్ష్మి, పంచాయతీ రాజ్ డివిజన్ కార్యాలయంలో డిఇఇ డీఎల్. మురళీధర్, ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయంలో డిఇఇ జీవి.రాజ్ కుమార్, ఏపీ ఎస్పీడీసీఎల్ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి.రాజశేఖర్, ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఓ డిల్లేశ్వరి, వ్యవసాయ డివిజన్ కార్యాలయంలో ఎం. వెంకటరాముడు, మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో ముస్తాక్ అహ్మద్, ఏపీ పెన్షనర్ల సంఘం కార్యాలయంలో అధ్యక్షుడు కె. అబూబకర్, అదనపు కార్యదర్శి జెన్నే కుల్లాయి బాబు, అనంతపురం రోడ్డులో ఉన్న మదరసాలో సఫా బైతుల్ మాల్ అధ్యక్షుడు మౌలానా అబ్దుల్ హక్, హ్యాండ్స్ కార్యాలయంలో పీడీ ఎం. నారాయణస్వామి, కొత్తపేట గ్రామంలో సర్పంచి ఆర్.గురు మస్తాన్, వైస్ ఎంపీపీ ఎస్.తిరుపాలమ్మ, టీ.కొత్తపల్లి గ్రామంలో నంద్యాల రాజేశ్వరి, కరిడికొండ గ్రామంలో సర్పంచి ఎన్.రమేష్ నాయుడు, అబ్బేదొడ్డి గ్రామంలో సర్పంచి మెట్టు లావణ్య, బేతాపల్లిలో సర్పంచి ఆంజనేయులు జాతీయ జెండాను ఎగరవేశారు.

పెద్దవడుగూరు : మండలంలోని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమాల్లో తహశీల్దార్ నాగభూషణం, సిఐ శంకర్‌రెడ్డి, వైద్యుడు శ్రీనివాసబాబు, ఇఓఆర్‌డి శాస్త్రి, తదితరులు పాల్గొన్నారు.



శ్రీచైతన్య పాఠశాలలో దేశనాయకుల వేషధారణలో చిన్నారులు

అవార్డు గ్రహీతలకు అభినందనల వెల్లువ

ప్రజాశక్తి-అనంతపురం సిటీ


స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ అవార్డు అందుకున్న జిల్లా విద్యాశాఖ అధికారిఎం.సాయిరామ్‌కు అభినందనలు వెల్లువెత్తాయి. ఈమేరకు మంగళవారం జిల్లాకేంద్రంలోని పరేడ్ మైదానంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉత్తమ అధికారిగా కలెక్టర్ గౌతమి, ఇన్‌ఛార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో అవార్డు అందుకున్నారు. ఈసందర్భంగా ప్రయివేట్ పాఠశాలలు సంఘం అధ్యక్షుడు కుసుమ పుల్లారెడ్డి, కార్యదర్శి గాజుల చంద్ర, స్టేట్ కన్వనర్ కె.రామిరెడ్డి, నగర అధ్యక్ష కార్యదర్శి సుబ్బారెడ్డి, రవిశంకర్‌ప్రసాద్, మండల విద్యాశాఖ అధికారి వెంకటస్వామి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నల్లపల్లి విజయ్‌భాస్కర్, జిల్లా విద్యాశాఖ కార్యాలయం అధికారులు డిఇఒకు శుభాకాంక్షలు తెలిపారు.



ప్రశంసాపత్రం అందుకుంటున్న నాగరాజు

ఉరవకొండ : ఉరవకొండ ఆర్టీసీ డిపోలో విధులు నిర్వహిస్తున్న డ్రైవర్ సి.నాగరాజు (576630) ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు డిపో మేనేజర్ బాలాజీదయాల్ ప్రశంసాపత్రం అందజేశారు. ఈమేరకు స్థానిక డిపోలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో నాగరాజును సన్మానించి ప్రశంసాపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ 2023 జనవరి నుంచి జులై వరకూ విధి నిర్వహణలో అత్యంత ప్రతిభ కనబరిచి ఉత్తమ హాజరు కలిగిన డ్రైవర్ నిలిచి సంస్థ అభివృద్ధికి కృషి చేసినందుకు డ్రైవర్ సి.నాగరాజును సన్మానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శెట్టూరు : మండలంలోని ఉపాధి పథకంలో ఎపిగా పనిచేస్తున్న రమేష్‌యాదవ్ ఉత్తమ అవార్డు అందుకున్నారు. మంగళవారం జిల్లాకేంద్రంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో అవార్డుతోపాటు ప్రశంసాపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని పలువురు ఉద్యోగులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.



ప్రశంసాపత్రం అందుకుంటున్న వార్డెన్ శివారెడ్డి

పుట్లూరు : మండల కేంద్రంలోని బీసీ హాస్టల్‌లో విధులు నిర్వహిస్తున్న వార్డెన్ శివారెడ్డి ఉత్తమ అవార్డు అందుకున్నారు. ఈమేరకు జిల్లాకేంద్రంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ గౌతమి, ఇన్‌ఛార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా బీసీ హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందించారు.

అమరవీరుల త్యాగఫలమే స్వాతంత్ర్యం : జెఎన్‌టియు విసి

ప్రజాశక్తి-అనంతపురం

ఎందరో అమరవీరుల త్యాగఫలంతోనే నేడు మనం స్వేచ్ఛా వాయువులను పీలుస్తున్నామని జెఎన్‌టియు ఉపకులపతి రంగజనార్ధన అన్నారు. మంగళవారం స్థానిక జెఎన్‌టియు క్రీడా మైదానంలో ఆజాదీ కా అమృత మహోత్సవంలో భాగంగా వర్శిటీ ఫిజికల్ డైరెక్టర్ జోజిరెడ్డిరెడ్డి అధ్యక్షతన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్‌సిసి, ఎస్ఎస్ఎస్ ఎంబిఎ విద్యార్థుల నుంచి విసి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగఫలితంగా మనం స్వాతంత్ర్య ఫలాలను అనుభవిస్తున్నామన్నారు. వారి స్ఫూర్తితో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. కాగా 77ఏళ్ల స్వాతంత్ర్య భారతంలో అనేక రంగాల్లో అభివృద్ధి సాధించామన్నారు. ఇందులో భాగంగా ఎపిఇఎపిసెట్-2023ను ఈఏడాది విజయవంతంగా నిర్వహించామన్నారు. అలాగే ఇంజినీరింగ్ కళాశాలలోని అన్ని బ్రాంచులు నేషనల్ బోర్డు ఆఫ్ అక్రిడిటేషన్ సాధించినట్లు వివరించారు. వీటితోపాటు అనంతపురం జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాలలో పిజి కోర్సు ప్రవేశ పెట్టామన్నారు. ఈ సంవత్సరం జాతీయ ర్యాంకింగ్‌లో జెఎన్‌టియు 150 నుంచి 200 మధ్య నిలిచిందన్నారు. రాబోయే సంవత్సరంలో 100వ ర్యాంకులోపు సాధించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్టుల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఎం.విజయకుమార్, రిజిస్ట్రార్ సి.శశిధర్, అకడమిక్ ప్లానింగ్ డైరెక్టర్ వి.సుమలత, అకడమిక్ ఆడిట్ డైరెక్టర్ సురేష్‌బాబు, పరీక్షల విభాగం డైరెక్టర్ ఇ.కేశవరెడ్డి, యూనివర్సిటీ డైరెక్టర్లు సుజాత, కిరణ్మయి, ఈశ్వర్‌రెడ్డి, ఓటీపీఆర్ఐ డైరెక్టం దుర్గాప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.వి.సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ అరుణకాంతి, కళాశాల విభాగాధిపతులు, స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ జోజిరెడ్డి, ఎం.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ శారద, ఎం.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది, ఓటీపీఆర్ఐ సిబ్బంది, అవుట్ సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



జెండా వందనం చేస్తున్న జెఎన్‌టియు విసి రంగజనార్ధన



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మాట్లాడుతున్న జెఎన్‌టియు విసి రంగజనార్ధన

మట్టి కలశాల ఏర్పాటు

పుట్లూరు : 'నా భూమి నా దేశం కార్యక్రమం'లో భాగంగా మండలంలోని 23 గ్రామ పంచాయతీల నుంచి తీసుకొచ్చిన మట్టి కలశాలను మంగళవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయానికి చేరాయి. ఇక్కడ నుంచి 17వ తేదీ శింగనమల నియోజకవర్గ స్థాయిలో జరిగే కార్యక్రమానికి పంపనున్నట్లు తెలిపారు. అక్కడ నుంచి జిల్లాస్థాయికి, రాష్ట్ర స్థాయికి తర్వాత ఈనెల 30, 31వ తేదీల్లో దేశ రాజధాని న్యూఢిల్లీకి చేర్చనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాఘవరెడ్డి, ఎంపిడిఒ యోగానందరెడ్డి, ఇఒఆర్‌డి ఆనంద్‌ప్రసాద్, ఎఒ శ్రీధర్, ఉపాధి హామీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నేడు కుళ్లాయిస్వామి హుండీ లెక్కింపు

నార్పల : మండల పరిధిలోని కుళ్లాయిస్వామి, ఆంజనేయస్వామి దేవస్థానాల హుండీ లెక్కింపు బుధవారం 16న ఆలయ ఆవరణలో దేవాదాయశాఖ అధికారులు గ్రామపెద్దల సమక్షంలో లెక్కించనున్నట్లు ఆలయ కార్య నిర్వహణాధికారిణి శోభ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

పోలింగ్ కేంద్రం పరిశీలన

పుట్లూరు : మండలంలోని చెర్లోపల్లి పంచాయతీలోని 1వ వార్డుకు ఈనెల 19న ఉప ఎన్నిక నిర్వహించనున్న నేపథ్యంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని ఎంపిడిఒ యోగానందరెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసుతో మాట్లాడుతూ పోలింగ్ బూత్ లో అన్ని సౌకర్యాలు ఉండే విధంగా చూడాలని సూచించారు.

హోరాహోరీగా ఉప ఎన్నికల ప్రచారం

నార్పల : మండల కేంద్రంలోని 8వ వార్డు ఉప ఎన్నిక అభ్యర్థులు హోరాహోరీగా ఎన్నికల ప్రచారం సాగిస్తున్నారు. మేజర్ పంచాయతీలోని 8వ వార్డుకు ఐదు నామినేషన్లు దాఖలు కాగా మూడు నామినేషన్లు ఉపసంహరించుకోవడంతో తుదిపోరుకు ఇద్దరు మాత్రమే బరిలో నిలిచారు. ఈనేపథ్యంలో వైసిపి బలపరిచిన అభ్యర్థి ప్రసాద్‌కు గౌను, టిడిపి బలపరిచిన నాగభూషణంకు ప్రెషర్ కుక్కర్ గుర్తులు కేటాయించారు. దీంతో మంగళవారం నుంచి ఆయా అభ్యర్థులు ఎన్నికల ప్రచారం ముమ్మరం చేశారు. విజయంపై ఎవరికి వారు ధీమాగా ఉన్నారు.

కెనరా బ్యాంకు విద్యా జీవన స్కాలర్‌షిప్‌లు అందజేత


శింగనమల : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని కెజిబివిలో కెనరాబ్యాంకు మేనేజర్ ఎం.రమేష్ విద్యాజీవన స్కాలర్‌షిప్‌లు అందజేశారు. ముందుగా మంగళవారం కెజిబివిలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల సిబ్బంది, కెనరా బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు ప్రదానం

బొమ్మనహాల్ : మండలంలోని దేవగిరి క్రాస్‌లో ఉన్న ప్రైమరీ ప్రాథమిక పాఠశాలలో పూర్వపు విద్యార్థులు స్థానిక విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని బెంగళూరులో ఉద్యోగాలు చేస్తున్న రెడ్డి మాస్ రామాంజనేయులు, కురుబ బసవరాజు కలిసి వందమంది విద్యార్థులకు పలకలు, నోట్ బుక్కులు, పెన్నులు, కంపాక్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామలింగాదేవి, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే 'అనంత' విందుకు మంత్రి హాజరు

అనంతపురం : అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి స్వగృహంలో మంగళవారం ఏర్పాటు చేసిన తేనేటి విందుకు వైసిపి రీజినల్ కో ఆర్డినేటర్, ఇన్‌ఛార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. ఈకార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే అనంత ఇంట్లో టీ తాగుతున్న మంత్రి పెద్దిరెడ్డి

కార్యాలయాలపై ఎగరని జెండా

ప్రజాశక్తి-గుత్తి

దేశమంతా మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుగుతుంటే గుత్తిలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో మాత్రం మువ్వన్నెల జెండా ఎగరకపోవడం బాధాకరం. పట్టణంలోని ఉద్యానవన శాఖ కార్యాలయంపై త్రివర్ణ పతాకాన్ని అధికారులు ఎగురవేయలేదు.



ఉద్యానవన శాఖ కార్యాలయంపై కనిపించని త్రివర్ణ పతాకం



స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యూనియన్ బ్యాంకులపై జెండాలు

అలాగే గుత్తి ఆర్ఎస్‌లోని స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంకులపై జాతీయ జెండాను ఎగరవేయలేదు. అధికారులు స్పందించి ఆ కార్యాలయ అధికారులపై చర్యలు చేపట్టాలని పలువురు అంటున్నారు.

రక్తదానం ఎంతో విలువైనది...

జనసేన జిల్లా కార్యదర్శి వాసగిరి మణికంఠ

ప్రజాశక్తి-గుంతకల్లు

ప్రాణాపాయస్థితిలోని మనిషికి రక్తదానంతో జీవంపోస్తున్న రక్తదాతలే నిజమైన దేవుళ్లు అని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి వాసగిరి మణికంఠ అన్నారు. పద్మభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వారోత్సవాల్లో భాగంగా చిరంజీవి యువత ఆధ్వర్యంలో మంగళవారం మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి వాసగిరి మణికంఠ, రెడ్‌క్రాస్ రెహమాన్ మాట్లాడుతూ రక్తదానం చేయడాన్ని ఒక మహాయజ్ఞంగా భావించి రక్తదానం చేయడంలో ఎందరినో చైతన్యవంతుల్ని చేసిన స్ఫూర్తి ప్రదాత చిరంజీవి అన్నారు. ఆయన జన్మదిన వారోత్సవాల్లో భాగంగా మెగాస్టార్ అభిమానులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో యువకులు ఎంతో ఉత్సాహంతో 70 మందికి పైగా రక్తదానం చేసి నవజీవన స్ఫూర్తి దాతలుగా నిలవడం ఎంతో గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు కురుబ పురుషోత్తం, కాపు సంక్షేమ సేన నాయకులు బుర్ర అఖిల్ రాయల్, కసాపురం వంశీ సీనియర్ నాయకులు పామయ్య, ఆటో రామకృష్ణ, అమర్, అనిల్‌కుమార్, సూర్యనారాయణ, చికెన్ మధు, మహేష్, ఐటీసీ శేఖర్, శ్రీనివాసులు, రామకృష్ణ, మెగా అభిమానులు, జనసైనికులు పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న యువత, జనసేన నాయకులు

వర్తకులకు అండగా ఉంటా : విప్ కాపు

ప్రజాశక్తి-రాయదుర్గం



సమావేశంలో మాట్లాడుతున్న విప్ కాపు రామచంద్రారెడ్డి

పట్టణంలోని వర్తకులకు ఎల్లవేళలా అండగా ఉంటానని విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఆల్ మర్చంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని వేణుగోపాల స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసోసియేషన్ సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే తనదృష్టికి తీసుకురావాలన్నారు. అలాగే పట్టణంలోని అన్ని వ్యాపార సంఘాలు కలిసికట్టుగా ఉంటూ ఐకమత్యంతో ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ ఉపేందర్‌రెడ్డి, రాయదుర్గం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ లక్ష్మణ్, ఆల్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు చెన్నవీరా, ఉపాధ్యక్షులు పాలాక్షిరెడ్డి, ఇస్మాయిల్ ప్రధాన కార్యదర్శి ఇస్మాయిల్, రమేష్, సూరి, సహ కార్యదర్శి నాగభూషణం, ట్రెజరర్ శివకుమార్, వివిధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ఘంటసాల విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్



ఘంటసాల విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మేయర్ వసీం

తెలుగు ప్రజల ఆణిముత్యం, తెలుగువారికి వరం.. ఘంటసాల అని మేయర్ మహమ్మద్ వసీం కొనియాడారు. మంగళవారం నగరంలోని హౌసింగ్ బోర్డు రాజీవ్ చిల్డ్రన్స్ పార్కులో పాత పాటల ప్రేమికుల కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఘంటసాల విగ్రహాన్ని మేయర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆణిముత్యం, తెలుగువారికి వరం ఘంటసాల అని కొనియాడారు. ముప్పై ఏళ్ల తన జీవితంలో ప్రతి ఏడు ఉత్తమ గాయకుడు ఘంటసాలే అన్నారు. అంతేగాకుండా తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్థాన విద్వాంసుడిగా, మూలవిరాట్ వెంకటేశ్వరస్వామి ఎదురుగా భక్తి గీతాలు ఆలపించిన ధన్యజీవి ఘంటసాల అని కొనియాడారు. ఆయన మృతి చెంది 49 ఏళ్ల దాటుతున్నా నేటికీ ఆయన పాటలు రూపంలో మన హృదయాల్లో బతికే ఉన్నారన్నారు. పద్మశ్రీ ఘంటసాల గాయకుడే కాకుండా దేశభక్తుడు కూడా అన్నారు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమం జరుగుతున్న సమయంలో అందులో చురుగ్గా పాల్గొన్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు జివి రామయ్య, కార్యదర్శులు ఎం.ఓబుల్‌దాస్, మహీధర్, మహేశ్వర్, కార్పొరేటర్లు అనిల్‌కుమార్‌రెడ్డి, కమల్‌భూషణ్, నాయకులు నాగార్జునరెడ్డి, ఖాజా, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి అసత్య ప్రచారాలు తగదు

ప్రజాశక్తి-గుత్తి



విలేకరులతో మాట్లాడుతున్న వైసిపి నాయకులు

టిడిపి నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలు తగదని వైసిపి పట్టణ కన్వీనర్ డి.హుస్సేన్ పీరా, వైసిపి జిల్లా నాయకులు బేడల వెంకటరాముడు, బి.గురు ప్రసాద్ యాదవ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సోమవారం గుత్తిలో జరిగిన టిడిపి కార్యక్రమంలో వైసిపికి చెందిన 30 కుటుంబాలు టిడిపిలో చేరినట్లు ప్రచారం చేసుకున్నారని చెప్పారు. నియోజకవర్గంలో టిడిపిలో పలు వర్గాలు ఉన్నాయని ఒక వర్గం నుంచి మరో వర్గం లోకి చేరి వైసిపిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. టిడిపి ఎమ్మెల్యే ఎన్నికల్లో టిడిపికి ప్రచారం చేసిన వారు,స్థానిక సంస్థ ఎన్నికల్లో తమ అభ్యర్థులకు ప్రత్యర్థులుగా నిలబడిన టిడిపి నాయకులు టిడిపిలోకి చేరారన్నారు. వారందరూ వైసిపి నాయకులు, కార్యకర్తలు అని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపికి ప్రతిపక్ష హోదా కూడా ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఫారుక్, వాల్మీకి శివ, వరదరాజులు, కెవి.రమణ, సచివాలయాల కన్వీనర్ ఎం.రంగస్వామి, వైసిపి నాయకులు జీపు రమణ, హమాలీ రామాంజి, ఎల్ఐసి హరినాథ్‌రెడ్డి, పి.సునీల్‌కుమార్, సుంకం రఫీ, హరినాథ్‌రెడ్డి, చెన్నాజీ, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐ తిప్పయ్యను కలిసిన ఎంపిపి, జడ్పిటిసి



ఎస్ఐ తిప్పయ్యను సన్మానిస్తున్న నాయకులు

ఉరవకొండ : విడపనకల్ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన ఎ.తిప్పయ్యను పుష్పావతి భీమ్‌రెడ్డి, జడ్పిటిసి హనుమంతు, తదితరులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మండల ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గిరిబాబు, హంపయ్య, ప్రసాద్, సురేష్‌యాదవ్, డోనేకల్ గోపాల్, లాలెప్ప, మనోహర్, మహేష్, వెంకటేష్, జిలాన్, తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి

గుత్తి : వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లను ధరించాలని పామిడి సీఐ ఎస్.రాజశేఖర్‌రెడ్డి సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా పామిడిలో సీఐ తన సొంత నిధులతో సమకూర్చిన హెల్మెట్లను మంగళవారం సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు తమ ప్రాణాలు తోపాటు కుటుంబాలను దృష్టిలో ఉంచుకుని వాహనాలను నడపాలన్నారు. హెల్మెట్లు లేని వాహనదారులు రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతున్నాయని చెప్పారు. ప్రతి ఒక్కరూ రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాల నివారించవచ్చన్నారు. కార్యక్రమంలో ఎస్ చాంద్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.



పోలీసులకు హెల్మెట్లు అందజేస్తున్న సిఐ ఎస్.రాజశేఖర్‌రెడ్డి